వైకుంఠం.. వైభవం


పూజలు చేస్తున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మిత్రకృష్ణ, శేషాచారి, శంకర్‌యాదవ్ తదితరులు

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని వేంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు స్వామి వారి ద్వార దర్శనం కోసం ఆలయాల వద్ద క్యూ కట్టారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వాహకులు ఆలయాలను పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


చార్మినార్ బాలాజీ ఆలయంలో..


సంగం ఉత్తర ద్వారంలో లక్ష్మీనరసింహుని కింద నుంచి వెళ్తున్న భక్తులు


చార్మినార్ వద్ద పల్లకీ సేవా ఊరేగింపులో..


జియాగూడ రంగనాథ ఆలయానికి పోటెత్తిన భక్తజనం


పూజల్లో ఏపీ వైఎస్సార్ సీపీ, టీటీడీ బోర్డు మెంబర్ మోహన్


పూజలు చేస్తున్న శేఖర్‌రెడ్డి, ఆలయ ప్రతినిధి శేషాచార్యులు


సంగం ఆలయంలో భక్తుల రద్దీ


పూజల్లో బీఆర్ఎస్ నాయకుడు జీవన్‌సింగ్ తదితరులు


పూజల్లో గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినోద్ చాగ్లే


పూజల్లో అమర్ సింగ్, కార్పొరేటర్ శంకర్ యాదవ్, బొట్టురామ్ స్వామి


పూజలు నిర్వహిస్తున్న దక్షిణ మండలం డీసీపీ పోతురాజు సాయి చైతన్య


పూజల్లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్


రక్షాపురం వేంకటేశ్వర స్వామి ఆలయంలో ..


ప్రసాదం పంపిణీ చేస్తున్న రతన్ జవహర్‌షా తదితరులు


ఆసిఫ్‌నగర్ హనుమాన్ బాలాజీ మందిరంలో..


గౌలిపురా కోదండ రామాలయంలో.. మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర


శ్రీ మహాస్థుపుకు 56 రకాల మిఠాయి ప్రసాదాల నైవేద్యం


పూజల్లో కావూరి వెంకటేష్, నరహరి చారి


పూజల్లో గోషామహల్ బీఆర్ఎస్ నాయకులు శాంతిదేవి


జాంసింగ్ ఆలయంలో.. ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి తదితరులు


పూల్‌బాగ్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో.. మాజీ మంత్రి కృష్ణ యాదవ్

తెలుగుభాష ఔన్నత్యం ఎంతో గొప్పది

గన్‌ఫౌండ్రీ: తెలుగుభాష ఔన్నత్యం ఎంతో గొప్పదని హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో కల్చరల్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో అంతరించిపోతున్న తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగువారు ఎక్కడ ఉన్న తెలుగు ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని ఘనంగా సన్మానించారు. అంతకు ముందు సినీ నేపథ్య గాయని గాయకుల సంగీత విభావరి, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ పి.మల్లారెడ్డి, సంఘం అధ్యక్షుడు వంశీరెడ్డి, వివిధ విభాగాలకు చెందిన కన్వీనర్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న చినజీయర్‌స్వామి

గన్‌ఫౌండ్రీ: గోవును పూజించడంలో అంతరార్థం దాగి ఉందని త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి అన్నారు. తిరుమల కో ఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ సౌజన్యంతో రచయిత డాక్టర్ ఎస్.గోపాలకృష్ణ రచించిన గోమాత–అద్భుత శక్తిగ్రంథం పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల బ్యాంక్ వ్యవస్థాపకులు ఎస్.చంద్రశేఖర్, తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత రిజిస్ట్రార్ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం


స్వారికను సన్మానిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

గౌలిపురా: అంబికానగర్‌కు చెందిన సూక్ష్మ కళాకారిణి రామగిరి స్వారిక–2023 పోటీ పరీక్షలలో జూనియర్ సివిల్ జడ్జిగా ఉత్తీర్ణత సాధించడం పట్ల అంబికానగర్ డెవలప్‌మెంట్, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆమెను గాలి పోచమ్మ ఆలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అర్జున్, కోశాధికారి ఈశ్వర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సలహాదారులు రాజు యాదవ్, మామిడి కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకుడు బండి నరేష్, ధర్మేందర్ పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు



సాక్షి, సిటీబ్యూరో: గుడిమల్కాపూర్‌లోని నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఫర్హానా మొబిన్ పాల్గొని కేక్ కట్ చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. క్రిస్మస్ పండగ గురించి, ఏసుక్రీస్తు జీవితంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఫార్మాసిస్టులను ఫార్మసి ఆఫీసర్లుగా మార్చాలి


మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

సుల్తాన్‌బజార్: ఫార్మాసిస్టులను ఫార్మసి అధికారులుగా మార్చాలని ప్రభుత్వ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్‌గౌడ్, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సంఘం ప్రతినిధులు కలిసి తమ సమస్యలను వివరించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఫార్మాసిస్టుకు అతని సర్వీస్‌లో కనీసం నాలుగు రకాల ప్రమోషన్లు ఇవ్వాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు ఫార్మాసిస్టులను నియమించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎరుకలకు న్యాయం

గోల్కొండ: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎరుక సోదరులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర పంచాయత్‌రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రాష్ట్ర ఎరుకల సంఘం నాయకులు శనివారం ఆమెను కలిసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా వారు ఈనెల 31న కర్మాన్‌ఘట్‌లో జరగనున్న ఏకలవ్య విగ్రహ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎరుకల సంక్షేమం కోసం త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. కురాకుల కృష్ణ, సత్యనారాయణ, రఘు, శ్రీనివాస్, రాము, భాస్కర్ తదితరులున్నారు.


రాష్ట్ర మంత్రితో ఎరుకల సంఘం ప్రతినిధులు

దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు పంచి నమస్కరిస్తున్న నాగ్‌నాథ్ మాశెట్టి

చార్మినార్: పుట్‌పాత్‌లపై జీవిస్తున్న పేదలను ఆదుకోవాలని టీఎస్ బసవ కేంద్రం అధ్యక్షుడు నాగ్‌నాథ్ మాశెట్టి అన్నారు. ఉత్తమ ఆదర్శ శరణ్ దంపతుల అవార్డు–2023కు ఎంపికైన సందర్భంగా ఆయన తన సతీమణి జగదేవీ మాశెట్టితో కలిసి శనివారం రాత్రి పుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న పేదలకు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని పేదలను ఆదుకోవడానికి ప్రభుత్వంతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. టీఎస్ బసవ కేంద్రం ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నామన్నారు.

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పునాది


ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ రోహన్‌రెడ్డితో కాంగ్రెస్ నాయకులు

గోల్కొండ: కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు పునాది లాంటి వారని కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రోహన్‌రెడ్డి అన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేస్తున్నామని దీనికి మీరు దిశానిర్దేశం చేయాలని కాంగ్రెస్ కార్వాన్ నాయకులు శనివారం ఆయనను కలిసి కోరారు. ఈ సందర్భంగా రోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ప్రజా బలం మెండుగా ఉండడం వల్లే అధికారంలోకి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేద బడుగు వర్గాల పక్షపాతి అని ఆయన అన్నారు. అందువల్లే ముఖ్యమంత్రి ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటున్నారని ఆయన పేర్కొన్నారు. కృష్ణ, చంటిబాబు, గిరి, రామ్‌కుమార్, తదితరులున్నారు.

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి


మజ్లిస్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: అర్హులైన వారు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునేలా చూడాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయన టోలిచౌకీ మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో మజ్లిస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన కొత్త రేషన్ కార్డుల జారీ, దరఖాస్తు చేసుకునే విధంపై వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మజ్లిస్ కార్పొరేటర్లు, మజ్లిస్ ఏరియా కమిటీ నాయకులు తమ ప్రాంతంలో ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) లేని వారిని గుర్తించాలన్నారు. అటువంటి వారికి కొత్త కార్డుల జారీపై ప్రభుత్వం విధించిన సూచనలు, నిబంధనలను వివరించాలని కోరారు. ఈ పాదయాత్రలో డివిజన్‌కు చెందిన కార్పొరేటర్, మజ్లిస్ ఏరియా కమిటీ ప్రతినిధులు ప్రతి ఒక్కరూ ఉండాలని తెలిపారు. నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, ఆలీముద్దీన్, బాబర్‌ఆలీఖాన్, మహ్మద్ ఖదీర్, అబీబ్‌చౌష్ తదితరులున్నారు.

ముదిరాజ్‌లకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి


మాట్లాడుతున్న చొప్పరి శంకర్‌ముదిరాజ్ తదితరులు

సుల్తాన్‌బజార్: రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సమాజిక వర్గానికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్‌ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించి ముదిరాజ్‌లకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోళ్ల కరుణాకర్ ముదిరాజ్, అధికార ప్రతినిధి కె.రామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

24, 25 తేదీల్లో టైగర్ నరేంద్ర క్రికెట్ టోర్నమెంట్

చాంద్రాయణగుట్ట: ఈనెల 24, 25 తేదీల్లో అలియాబాద్ పూల్‌బాగ్ ప్లే గ్రౌండ్‌లో మాజీ కేంద్ర మంత్రి ఆలే నరేంద్ర స్మారకార్థం 'టైగర్ నరేంద్ర మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్–3'ను నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు ఉదయ్ కిరణ్‌రెడ్డి తెలిపారు. 18 ఏళ్ల పైబడిన విభాగంలో కొనసాగనున్న ఈ టోర్నమెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొననున్నాయన్నారు. ఈ పోటీల్లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.20 వేల నగదు, రన్నరప్‌కు రూ.8 వేల నగదు అందించడం జరుగుతుందన్నారు. ఆది, సోమవారాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ పోటీలు కొనసాగనున్నాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఓం సింగ్ (95731 61713)లో సంప్రదించాలన్నారు.

పీవీకి ఘన నివాళి


పీవీ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న రాజ్‌కుమార్

గన్‌ఫౌండ్రీ: మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు భారతదేశం గర్వించదగిన వ్యక్తి అని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్‌కుమార్ అన్నారు. శనివారం పీవీ నర్సింహారావు వర్ధంతిని పురస్కరించుకుని పీవీ ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు వెంకటేష్, ప్రశాంత్, సాగర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నాంపల్లి: తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గడ్డం జ్ఞానేశ్వర్ ఆరవసారి ఏకగ్రీవంగా ఎన్నికై రికార్డును సాధించారు. శనివారం హైదరాబాద్‌లోని కేంద్ర సంఘం కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్ష, కార్యదర్శి స్థానానికి ఒకే సెట్ నామినేషన్ దాఖలయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన గడ్డం జ్ఞానేశ్వర్ అధ్యక్ష స్థానానికి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గంగాధర్ ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్ దాఖలు చేశారు. వీరి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కస్తూరి వెంకటేశ్వర్లు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం మూడేళ్ల పాటు పనిచేస్తుంది.

కరోనా కొత్త వేరియంట్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధం


వైద్యుల సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ మజహర్ ఉల్లా

గోల్కొండ: కరోనా కొత్త వేరియంట్ జేఎన్–1పై ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని గోల్కొండ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ మజహర్ ఉల్లా అన్నారు. శనివారం ఆయన ఆస్పత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బందితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిష్టినా జెడ్ చోంగ్టూతో జూమ్ మీటింగ్‌లో జరిగిన వివరాలను వైద్యులకు వివరించారు. ప్రభుత్వం జేఎన్–1 వేరియంట్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని అయితే ఇప్పటి వరకు నామమాత్రంగా ఈ కేసులు నమోదయ్యాయని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జేఎన్–1 వేరియంట్ వచ్చిన వారికి వైద్యం అందించేందుకు అన్ని సిద్ధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ శ్రీనివాస రావు తదితరులున్నారు.

అంకుర ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యేలు



గోల్కొండ: ఆస్పత్రి నిర్వహణలో యాజమాన్యం అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. శనివారం గుడిమల్కాపూర్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకున్న అంకుర ఆస్పత్రిని ఆయన నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడి అగ్ని ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో ఇన్ పేషంట్లకు ఎటువంటి గాయాలు కాకపోవడం ఆనందించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు.

యాజమాన్యం నిర్లక్ష్యమా..?

అగ్ని ప్రమాదంలో ఆస్పత్రి యాజమాన్యాం నిర్లక్ష్యం ఉందని ఆస్పత్రికి వచ్చిన పలువురు పేషంట్లు ఆరోపిస్తున్నారు. 30 మంది ఇన్‌పేషెంట్లు వార్డుల్లో ఉండగా పై అంతస్తుల్లో నిర్మాణ పనులు ఎలా కొనసాగిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆస్పత్రి సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు పలువురు మీడియా సిబ్బందిపై దౌర్జన్యం చేశారు. ఓ స్థానిక టీవీ ఛానల్ రిపోర్టర్ గుర్తింపు కార్డును సైతం ఆస్పత్రి సెక్యూరిటీ గార్డులు లాక్కున్నారు. లాఠీలు వీపుపై పెట్టి గేటు అవతలికి నెట్టివేయడం ఆస్పత్రి దౌర్జన్యానికి నిదర్శనమని పలువురు అంటున్నారు. ఇన్‌పేషంట్ సహాయకుల గోడును సైతం మీడియా ముందు చెప్పకుండా ఆస్పత్రి డెక్స్ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు అడ్డుకున్నారు.